క్లుప్తంగా

ప్రొసీడింగ్‌లు అందజేత



ప్రొసీడింగులు అందిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మపురి: మండలంలోని కమలాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి పనులకు రూ. 10 లక్షలకు పైగా ప్రొసీడింగులను శనివారం మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకులకు అందజేశారు. గంగపుత్ర సంఘ భవనానికి రూ.3.50 లక్షలు, ఎల్లమ్మ ఆలయం వరకు చేపట్టే రోడ్డుకు రూ. 3 లక్షలు, సీసీ రోడ్డు పనులకు రూ.4 లక్షలు మొత్తం 10.50 లక్షల ప్రొసీడింగులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



మాట్లాడుతున్న నాయకులు

మల్యాల: చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను దళిత ద్రోహి అని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను శుక్రవారం అంబేడ్కర్ సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. దళిత బంధు ప్రతి నిరుపేదకు దశలవారీగా అందిస్తామని ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారని వివరించారు. ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యేను దళిత ద్రోహి అంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బెజ్జంకి చిన్న దుర్గయ్య, తోడేటి బాబు, మారంపల్లి నారాయణ, గుడిసె రవి, రాకేశ్,రంజిత్ పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

జగిత్యాల: సమగ్ర శిక్షాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడుతూ సమగ్ర శిక్షాలో కేజీబీవీ, యూఆర్‌ఎస్, బోధన, బోధనేతర సిబ్బంది అన్ని కేంద్రాల్లో పనిచేసే వారిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. వీరంతా విద్యాశాఖలో కీలకంగా ఉంటున్నారన్నారు. కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రవి, అంజయ్య, సరిత, వెంకటేశ్వర్‌రావు, కార్తీక్, శ్రీనివాస్, బొడ్డు సురేశ్ పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట స్వర్ణకారుల ఆందోళన



ధర్నా చేస్తున్న స్వర్ణకారులు

మెట్‌పల్లి: ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం స్థానిక స్వర్ణకారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పొరేట్ షాపుల ఏర్పాటుతో స్వర్ణకారులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. గడిచిన ఆరు నెలల్లో ఆర్థిక ఇబ్బందులతో 15 మంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలన్నారు. అలాగే 50 ఏళ్లు దాటిన వారికి రూ.ఐదు వేల పెన్షన్ అందజేయాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

వెల్గటూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మలత శనివారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కొండల్‌రెడ్డి శిష్య బృందం, ఎన్నారైల సహకారంతో రూ. 30 వేల రూపాయల క్రీడా దుస్తులను పాఠశాలకు అందించగా శనివారం పద్మలత విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రాజమల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

- మున్సిఫ్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్



మేడిపల్లిలో మాట్లాడుతున్న జడ్జి అరుణ్‌కుమార్

మెట్‌పల్లిరూరల్: చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈనెల 9న మెట్‌పల్లి కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ తిరుపతిరెడ్డి, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ ఉమాసాగర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, ఏజీపీ సురక్ష, న్యాయవాదులు రాజ్‌మహ్మద్, వెంకటనర్సయ్య, శంకర్‌రెడ్డి, వెంకటస్వామి, ఆనంద్, గంగాధర్, సుధాకర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలి

ఇబ్రహీంపట్నం: ఈ నెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు జడ్జి అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మేడిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ఫిర్యాదుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఉమాసాగర్, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, సర్పంచ్ తిరుపతిరెడ్డి, అసోషియేషన్ న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మల్యాల: ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జగిత్యాల సెకండ్ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్‌కుమార్ సూచించారు. రామన్నపేటలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సై తీగల అశోక్, కుమారస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



మెట్‌పల్లిలో కాంగ్రెస్ నాయకుల నివాళి

ధర్మపురి/రాయికల్/మల్యాల/పెగడపల్లి/కథలాపూర్/మేడిపల్లి/మల్లాపూర్/మెట్‌పల్లి/వెల్గటూర్/సారంగాపూర్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. వివిధ పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్‌టీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్సార్ అని నాయకులు, అభిమానులు కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అందరి మన్ననలు పొందిన మహానేత వైఎస్సార్ అని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



మూటపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు



పెగడపల్లిలో..



మల్యాలలో..



ధర్మపురిలో..



కథలాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



సారంగాపూర్‌లో..

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం అధికారులు, వీవోఏలు

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు సిరిపూర్‌లో ప్రజాప్రతినిధులు, సెర్ప్ అధికారులు, వీవోఏలు శనివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు సెర్ప్ ఉద్యోగులు, వీవోఏల శ్రమకు తగ్గ గౌరవ వేతనాన్ని అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. సీఎం కేసీఆర్ వీవోఏలకు గౌరవ వేతనాన్ని అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఐకేపీ(సెర్ప్) ఏపీఎం లక్ష్మీరాజం, సీసీలు రమేశ్, రాజు, స్రవంతి, వీవోఏల యూనియన్ అధ్యక్షురాలు ఇనుగుర్తి సరిత, సభ్యులు పాల్గొన్నారు.

వేములకుర్తిలో అర్చకులు..

ఇబ్రహీంపట్నం: దూప,దీప నైవేద్యం క్రింద సీఎం కేసీఆర్ రూ. 10వేలు పెంచడంతో అర్చకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని వేములకుర్తిలో వేంకటేశ్వర ఆలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు మంత్రరాజం శ్రీనివాస చార్యులు, సామాజీ నవీన్‌చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణచార్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదే

- చల్మెడ లక్ష్మీనరసింహారావు



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహారావు

కథలాపూర్: వేములవాడ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లిలో చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దూలూర్, బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆరు నెలల్లో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. సిరికొండ- తక్కళ్లపెల్లి బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కథలాపూర్, మేడిపెల్లి మండలాలకు సాగునీరందించే సూరమ్మ ప్రాజెక్టు పనుల్లో ముందుంటామని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నవాటితో పాటు ప్రజలకు ఉపయోగపడేవాటిని అమలు చేశారన్నారు. మెరుగైన వైద్యం అవసరమున్నవారికి కరీంనగర్ చల్మెడ ఆస్పత్రికి తీసుకెళ్లి ఉచితంగా చికిత్సలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యుడు అనూప్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, నాయకులు మొలిగె శ్రీనివాస్, జిల్లా రాజు, మామిడిపెల్లి రవి, ఏజీబీ మహేందర్, పిడుగు తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి



కంకర తేలిన పోతారం,బట్టపల్లి-ధర్మపురి రోడ్డు

సారంగాపూర్: మండల కేంద్రం నుంచి పోతారం, బట్టపల్లి గ్రామాల మీదుగా ధర్మపురి మండల కేంద్రానికి చేరుకునే రోడ్డు భారీ వర్షాలకు అధ్వానంగా మారింది. గత రెండేళ్లుగా సారంగాపూర్-పోతారం, బట్టపల్లి గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల తారు రోడ్డు కంకర తేలి, గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. 2008లో వేసిన ఈ రోడ్డుకు ఇప్పటి వరకు కనీసం రెన్యువల్ బీటీ వేయలేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

మెట్‌పల్లి: పట్టణానికి చెందిన పీసు సతీశ్ రెడ్డి ఇటీవల దుబాయ్‌లో అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు శనివారం రూ.1.52 లక్షల నగదుతో పాటు నిత్యావసర సరుకులను కుటుంబానికి అందజేశారు. అనంతరం సంఘ డివిజన్ అధ్యక్షుడు పన్నాల మాధవరెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో పేద కుటుంబాలను ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో నేరేళ్ల మోహన్ రెడ్డి, అల్లూరి మహేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.

భూములు కేటాయించాలని ఆర్డీవోకు గిరిజనుల వినతి

మెట్‌పల్లి: తమకు భూములు కేటాయించాలని మల్లాపూర్ బంజారా తండాకు చెందిన గిరిజనులు శనివారం పట్టణంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారులోని 243 ఎకరాల్లో ఏళ్లుగా 44 కుటుంబాలకు చెందిన గిరిజన కుటుంబాలు పశువులను మేపుతూ జీవనోపాధి పొందుతున్నాయని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ఈ భూములకు తమకే పట్టాలు అందించి కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాటోత్ రాజేశ్, గుగ్లావత్ రాజేందర్, లక్ష్మణ్, తేజు, సుభాజీ, తిరుపతి తదితరులున్నారు.

కారోబార్‌పై విచారణ

రాయికల్: మండలంలోని కిష్టంపేటలో కారోబార్‌పై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఎంపీవో సుష్మ గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్‌ను తొలగించాలని, స్థానికులకు అవకాశం ఇవ్వాలని ఎంపీవో దృష్టికి తీసుకెళ్లారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జానస్వరూప, ఎంపీటీసీ జాన సారిక, ఉపసర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పనిచేస్తున్న సీసీ కెమెరాలు

సాక్షి స్పందన



రాయికల్: పట్టణంలోని నిఘా నేత్రాలు వినియోగంలోకి వచ్చినట్లు ఎస్సై అజయ్‌కుమార్ శనివారం తెలిపారు. ఈనెల1 న 'పనిచేయని నిఘా నేత్రాలు' అనే శీర్షిక సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఎస్సై అజయ్‌కుమార్ స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకురావడంతో సీసీకెమెరాలను మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. గతంలో 20 సీసీకెమెరాలకు గాను కేవలం 9 మాత్రమే పనిచేయగా ప్రస్తుతం అన్ని సీసీకెమెరాలు వినియోగంలోకి వచ్చినట్లు తెలిపారు.

ఓటరు జాబితాలో సవరణలు పకడ్బందీగా చేయాలి



బీఎల్వోలకు సూచనలిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్

మల్లాపూర్: ఓటర్ జాబితాలో సవరణలను పకడ్బందీగా చేయాలని కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని సాతారంలో శనివారం పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించి బీఎల్వోలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బాధ్యత గల ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు. మీసేవ, ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులు పకడ్బందీగా ఓటరు వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీర్‌సింగ్, ఆర్‌ఐలు, సర్పంచ్ బొడ్డు సుమలత, ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మెడకొక్కుల శ్రీనివాస్, బీఎల్వోలు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

కోరుట్ల రూరల్: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకుల ప్రతీ ఒక్కరి ఓటును తప్పనిసరిగా నమోదు చేయాలని కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్ అన్నారు. శనివారం కల్లూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆర్డీవో పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఆర్‌ఐలు, బూత్ లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును పరిశీలించిన ఆర్డీవో

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ శనివారం నిర్వహించగా.. వేములవాడ ఆర్డీవో మధుసూదన్ పరిశీలించారు. కొత్త దరఖాస్తుల స్వీకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలకు సామగ్రి కిట్‌ను అందించారు. ఆయన వెంట తహసీల్దార్ ముంతాజిబొద్దీన్, ఆర్‌ఐ నాగేశ్, సాగర్ ఉన్నారు.

'మంత్రి చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లడగాలి'



వెల్గటూర్‌లో మాట్లాడుతున్న గజ్జెల స్వామి

వెల్గటూర్: గత తొమ్మిదేళ్లలో ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి ఎన్నికల్లో ఓట్లు అడగాలని కాంగ్రెస్ నాయకుడు గజ్జెల స్వామి అన్నారు. గడపగడపకూ గజ్జెల స్వామి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెగడపల్లిలో ప్రారంభించిన యాత్ర శనివారం వెలగటూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మంత్రి హోదాలో నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి ఎన్నికల్లో ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. కాళేశ్వరం లింక్-2లో సీఎం కేసీఆర్‌కు 75 శాతం వాటా ఉంటే మంత్రి కొప్పులకు 25 శాతం వాటా ఉందని ఆరోపించారు. ఎంత ప్రలోభపెట్టినా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును మంత్రి అడ్డుకోలేడని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, గడ్డం తిరుపతిరెడ్డి, సంకినేని కిషన్‌రావు, గొల్లపల్లి సంతోష్, దూస రాజేశం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మపురిలో వాడవాడలా కాంగ్రెస్ ప్రచారం

ధర్మపురి: పట్టణంలో శనివారంకాంగ్రెస్ నాయకుడు గజ్జెల స్వామి ఆధ్వర్యంలో వాడవాడలా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జెల స్వామి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికుడైనా గజ్జెల స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానికుడైన తనకు అవకాశమిస్తే కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, గెలిచిన తర్వాత ధర్మపురిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

సంక్షిప్త వార్తలు

సంఘ సభ్యుల కుటుంబాలకు అండగా ఉంటాం

మెట్‌పల్లి: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఎర్రబోతుల మల్లేశ్ కుటుంబానికి శనివారం పెయింటర్స్, పీవోపీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేశ్, జనగాం రమేశ్, పొన్నాల మల్లేశ్, మాతంగి శ్రవణ్, గడ్డం రమేష్, అనిల్, యాదగిరి తదితరులున్నారు.

గృహలక్ష్మి మంజూరు ప్రక్రియ చేపట్టాలి

కథలాపూర్: గృహలక్ష్మి పథకం మంజూరు ప్రక్రియను వారం రోజుల్లో ప్రారంభించాలని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు ఎంపీడీవో జనార్దన్‌కు సూచించారు. ఈ మేరకు వేములవాడలో ఎమ్మెల్యే రమేశ్‌బాబుతో ఎంపీడీవో జనార్దన్ శనివారం సమావేశమయ్యారు. దరఖాస్తుదారుల జాబితాలను పరిశీలించారు. అద్దె ఇంటిలో ఉంటున్న పేదలకు, సామాజిక వర్గాల రిజర్వేషన్ల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపీడీవో జనార్దన్‌కు ఎమ్మెల్యే సూచించడంతో గృహలక్ష్మి దరఖాస్తుదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

యూరియా కొరత తీర్చాలి

రాయికల్: మండలంలో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా కొరత తీర్చాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు మెక్కొండ రాంరెడ్డి శనివారం కోరారు. రైతులు మొక్కజొన్న, పొలాలు వేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ సమయానికి ఎరువులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి యూరియా కొరత తీర్చాలని కోరారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి శనివారం సర్పంచ్ దొంతుల శ్యామల భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలోకి మారడంతో నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయించినట్లు సర్పంచ్ దొంతుల శ్యామల తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి వెంకట్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. 300 మంది విద్యార్థులు ఓటు హక్కు వియోగించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జిందం రాజేందర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మ్యాకల గంగా ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మట్టి సేకరించిన బీజేపీ నాయకులు



వేములకుర్తిలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో బీజేపీ నాయకులు నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికీ తిరుగుతూ మట్టిని సేకరించారు. కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య, ప్రధాన కార్యదర్శి రణధీర్, ఉపాధ్యక్షుడు ఇల్లెందుల చారీ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస స్వామి, నాయకులు పాల్గొన్నారు.

నియామకం

బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రంజిత్

కోరుట్ల: బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పట్టణానికి చెందిన ఆకుల రంజిత్ నియమితులయ్యాడు. రాష్ట్ర ఓబీసి సెల్ అధ్యక్షుడు ఆలె భాస్కర్ రాజు శనివారం నియామక పత్రం అందించాడు. తన నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పైడిపెల్లి సుగుణాకర్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్‌కు రంజిత్ కృతజ్ఞతలు తెలిపాడు.